
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



రాజన్న సిరిసిల్ల

3★★★ జిల్లా వార్తలు

గురువారం 3 అక్టోబరు 2024

మహాత్మా గాంధీ జీవితం ఆదర్శనీయం 6

ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ.. 6



రాజన్న ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్లలో బతుకమ్మ సంబరాలు

ఊరూరా పూల జాతర

- జిల్లాలో సంబరంగా బతుకమ్మ ఉత్సవాలు
- సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద సందడి

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

సంస్కృతీసంప్రదాయలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆడపడుచులు అత్యంత ఇష్టంగా జరుపుకునే వేడుక మొదలైంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాము ఆయే చందమామ.. అంటూ ఆడపడుచులు ఆడి పాడారు. బుధవారం సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మతో జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఆరంభమయ్యాయి. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మ పర్వం తొలి రోజు పూల పరిమళాలతో ఆడపడుచులు సందడి చేశారు. పల్లె నుంచి పట్టణం దాకా బతుకమ్మ వినిపిం చాయి. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల తోపాటు మండల కేం ద్రాలు, గ్రామాల్లో తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వేడుకలు నేత్రపర్వంగా సాగాయి. జిల్లా కేంద్రంలోని మానేరు తీరంలో తెలంగాణలోనే ప్రత్యేకంగా నిలిచిన బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపల్



రాజన్న ఆలయంలో వాయినం ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు

ప్రత్యేక ఏర్పాట్లు మహిళలను ఆకట్టుకున్నాయి. తల్లీ కూతుళ్ల ప్రతిమతో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్‌లో ఈసారి నీళ్లు నింపకపోవడంతో మహిళలు బతుక మ్మలు వేయడానికి వాగులో ఇబ్బందులు పడ్డారు. సిరిసి ల్లలోని బీవైనగర్, గణేష్‌నగర్, తారకరామానగర్, వెంకంపేట, సర్దార్‌నగర్, అశోక్‌నగర్, పద్మనగర్, సంజీవయ్యనగర్, శాంతినగర్, ఆటోనగర్, సిద్ధార్థనగర్, రెడ్డివాడ, అంబేద్కర్‌నగర్, విద్యానగర్, సాయినగర్, గీతానగర్, శివ నగర్, సుభాష్‌నగర్, నెహ్రూ నగర్, గాంధీనగర్, గోపాల్ నగర్, పెద్దబజార్, తదితర ప్రాంతాల్లో మహిళలు సామూహికంగా బతుకమ్మ ఆట పాటలతో సంబరంగా గడి పారు. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ కౌన్సిలర్ల బతుకమ్మలతో ఘాట్ వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ అలీ బేగ్, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఏర్పాట్లను పరిశీలిం చారు. టౌన్ సీఐ కృష్ణ బందోబస్తును పర్యవేక్షిం చారు.

● రాజన్న క్షేత్రంలో..

వేములవాడ కల్చరల్: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రంలో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించారు. ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



బతుకమ్మలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వనజ దంపతులు



సిరిసిల్లలో బతుకమ్మ సంబరాలు



రాజన్న ఆలయ ధర్మగుండంలో బతుకమ్మలు నిమజ్జనం చేస్తున్న మహిళలు, యువతులు

స్వచ్ఛభారత్‌లో యువత కీలక పాత్ర పోషించాలి



నారాయణపూర్‌లో నివాళులు అర్పిస్తున్న స్వచ్ఛ భారత్ జిల్లా అధికారి

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 2: గ్రామాల్లో నిర్వహించనున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో యువత కీలక పాత్ర పోషించాలని స్వచ్ఛభారత్ జిల్లా అధికారి సురేశ్ అన్నారు. ఎల్లారెడిపేట మండలం నారాయణపూర్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అధికారి సురేశ్, ఎంపీడీవో సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ సబేరాబేగం తదితరులు హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి సురేశ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతపైనే ఆధార పడి ఉందన్నారు. పల్లెలు స్వచ్ఛత దిశగా ముందుకు సాగాలంటే యువత ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఐక్యతతో స్వచ్ఛత పనులు చేపట్టి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. గ్రామంలో మద్యపాన నిషేదం కొనసాగడం అభినందనీయమన్నారు. గ్రామాల్లోని ప్రగతి పనులను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పనుల ప్రగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత పర్యవేక్షణ ఉండాలన్నారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలతోపాటు అభివృద్ధి పనులకు స్వచ్ఛ భారత్ నిధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ సబేరాబేగం-గౌస్ దంపతులను స్థానికులు సన్మానించారు.నాయబ్ తహసీల్దార్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి జాఫర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ప్రతిభ కనబర్చిన యువతులకు సన్మానం

ఇల్లంతకుంట, అక్టోబరు 2: మండల కేంద్రానికి చెందిన యువతులు ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో ప్రతిభ కనబర్చడంతో బుధవారం సన్మానించారు. ఎస్జీటీలో కత్తెరపాక సంపూర్ణ జిల్లా స్థాయిలో 10వ ర్యాంకు, అంతటి రజిత కరీంనగర్ జిల్లాలో 7వ ర్యాంకు సాధించారు. దీనితో ఎమ్మార్పీఎస్, గౌడ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కాసుపాక శంకర్, నాయకులు అంతటి రమేష్, భాస్కర్, బండారి శ్రీనివాస్, కాసుపాక కొమురయ్య, దుర్గయ్య, రాములు, సురేష్, రాజు, కిషన్, శ్రీకాంత్, మధు, రమేష్, బాబు, మనీ తదితరులు పాల్గొన్నారు.

పండుగలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 2: బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలకు గ్రామాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పల్లెల్లో స్వచ్ఛత పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా మాట్లాడుతూ పండుగల నేపథ్యంలో పల్లెల్లో ప్రత్యేక అధికా



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

రులు, పంచాయతీ అధికారులు ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిత్యం పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. కంపు కొడుతున్న కాలనీలను శుభ్రం చేయాలన్నారు. సీసీ రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, వీధిలైట్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

● ప్రభుత్వ నిబంధనల మేరకు రాబోయే నెల రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులుల ఎన్ని వచ్చాయి? ఎన్ని పరిష్కారానికి నోచుకున్నాయని తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 5017 దరఖాస్తులు రాగా వాటిలో 857 పరిష్కరించాలని అధికారులు పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నెల రోజుల్లో పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీపీవో శేషాద్రి, తహసీలార్లు రామచంద్రం, మారుతిరెడ్డి, సురేశ్, ఎంపీడీవోలు సత్తయ్య, రాజేందర్, రఘురాం, ఎంపీవోలు రాజు, బీరయ్య, వాజీద్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

వేములవాడ, అక్టోబరు 2: శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల సమీక్షించి పెండింగ్‌కు కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. స్థానికంగా ఏర్పడే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ

వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని చెప్పారు. 100 డయల్ కు వచ్చే ఫోన్ కాల్స్‌కు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇక్కడ ఆయన వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య ఉన్నారు.

బోయినపల్లి: సిరిసిల్ల - కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ఉన్న వెంకట్రావుపల్లి వద్ద సర్కిల్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల కారణాలు తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాదాలకు గల కారణాలు, వాటి నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తున్నామని, ప్రమాదల నివారణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై, మూల మలుపుల వద్ద చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీందర్ గౌడ్ ఉన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

సిరిసిల్ల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సిరిసిల్ల గాంధీచౌక్‌లోని మహాత్ముడి విగ్రహానికి కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్‌తోపాటు కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గాంధీ సేవలను కొనియాడారు. జాతీయ స్థాయిలో సిరిసిల్ల మున్సిపల్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డులు సాధించి ముందు నిలిచామన్నారు. వివిధ పార్టీల నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు మ్యాన రవి, బొల్లి రామ్మోహన్ నివాళులు తెలిపారు.

సిరిసిల్ల మున్సిపల్‌లో చైర్‌పర్సన్‌తోపాటు కౌన్సిలర్లు నివాళులు తెలిపారు. జిల్లా పరిషత్‌లో సీఈవో వినోద్, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, గూడూరి ప్రవీణ్, మంచె శ్రీనివాస్, సత్తార్ పూలమాలలు వేశారు. కాంగ్రెస్ అధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు నాగుల సత్యనారాయణ, ఆకునూరి బాలరాజు, సంగీతం శ్రీనివాస్, తదితరులు పూలమాలలు వేశారు. బీజేపీ అధ్వర్యలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, మోర శ్రీహరి, అంజన్న, వేణు, రవి, రమేష్, శ్రీనివాస్‌లు గాంధీ విగ్రహానికి పూలమాలు వేశారు.







మహాత్మగాంధీ విగ్రహానికి పూల మాల వేస్తున్న కలెక్టర్, మున్సిల్ చైర్ పర్సన్, విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలోని బాపూజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవలో భాగంగా మెరుగైన సేవలు అందించిన 30 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు ప్రశంసపత్రాలను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, నరాల శేఖర్, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, బాబున్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, నాయకులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖాదీ గ్రామోద్యోగ్ రాయితీ కొనుగోళ్లు ప్రారంభం



కొనుగోలు చేస్తున్న చైర్‌పర్సన్

సిరిసిల్ల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలోని ఖాదీ గ్రామోద్యోగ్ భండార్‌లో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా 40 శాతం రాయితీతో చేపట్టిన అమ్మకాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి ప్రారంభించారు. బుధవారం ఖాదీ భండార్‌లో ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ జయంతి, దసరా, దీపావళి, కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబరు 16 వరకు 40 శాతం రాయితీతో అందిస్తున్న ఖాదీ వస్త్రాలను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు పత్తిపాక పద్మ, గుండ్లపల్లి నీరజ. సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సత్తార్, రామచంద్రం, మ్యాన రవి పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో బతుకమ్మకు ఏర్పాట్లు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 2 : వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి అన్నారు. రాజన్న ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎక్కడా లేని విధంగా వేములవాడలో ఏడు రోజుల్లోనే సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారన్నారు. వేములవాడ పట్టణవాసులు రాజన్న క్షేత్రంలో బతుకమ్మ ఆడుతూ ఆలయ ధర్మగుండంలో బతుకమ్మను నిమజ్జనం చేయడం ఆనవాయితీ అన్నారు. శరన్నావరాత్సోవాల్లో భాగంగా పది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విజయదశమి సందర్భంగా వేములవాడ ప్రజలకు విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

రాజన్నను దర్శించుకున్న హైడ్రా కమిషనర్ సతీమణి



ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 2: వేములవాడ రాజరాజేశ్వరస్వామిని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆమెను ఆశీర్వదించారు. రాజన్న ప్రసాదాన్ని, అమ్మవారి వస్త్రాలను అందజేశారు.

అంధకారంలో పెద్దూర్

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 2: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్‌లో పది రోజులుగా అంధకారం నెలకొంది. బతుకమ్మ పండుగ ప్రారంభమైనా వీధి దీపాలు వెలగకపోవడంతో మహిళలు సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో బతుకమ్మ ఆడుతున్నారు. వీధిలైట్లను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా నిధులు లేవంటూ సమాధానం ఇస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్దూర్ గ్రామంతోపాటు ఇప్పలపల్లె, ఎస్సీ కాలనీకిచెందిన మహిళలు అక్కడి ప్రాంతాల్లో బతుకమ్మ ఆడి సిరిసిల్ల, కామారెడ్డి ప్రధాన రహదారి పక్కన ఉన్న మైసమ్మ చెరువులోనే నిమజ్జనం చేస్తూ వస్తున్నారు. ఈ సారి ఆ చెరువులో సైతం మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయక పోవడంతో బతుకమ్మలు వేయడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్‌పర్సన్ స్పందించి పండుగ పూట అయినా లైట్లు వేలిగేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు

వీర్నపల్లి, అక్టోబరు 2: కలెక్టర్ ఆదేశాలతో సంబంధిత అధికారులు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల తనిఖీ చేశారు. మండల అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో విద్యాలయాల ఆవరణలో పలు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కస్తూర్బా విద్యాలయంలో సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డి, చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, ఎంపీఓ వాజిద్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిపోటీల్లో సత్తాచాటిన యువకుడు

వేములవాడ రూరల్, అక్టోబరు 2: రాష్ట్రస్థాయి పోలో సైక్లింగ్‌లో మండల యువకుడు సత్తాచాటాడు. మండలంలోని నాగాయపల్లికి చెందిన బండి అభినయ్ గంగాధర మండలంలో రాష్ట్ర స్థాయి పోలో సైక్లింగ్‌లో సత్తాచాటాడు. సీనియర్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాడు. ఉత్తమ ప్రతిభ కనబరచిన అభినయ్‌ని గ్రామస్థులు అభినందించారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
11.00,2.30,6.00,9.30	11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
11.15,2.45,6.30,10.00	11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.00,2.30,6.00,9.30	11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · మహబూబ్‌నగర్ · మెదక్ · ఖమ్మం · కరీంనగర్ · నల్గొండ · రంగారెడ్డి · రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

జిఎస్ఎమ్ - మదీనగూడ 2.00pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - అరవల్లి 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్‌ఆర్ ఎ/సి - వరంగల్	బృందావన్ - ఆర్మూర్	భువనేశ్వరి - విజా	వెంకటరమణ - జడ్చర్ల
వేణుమాల్ - నిజామాబాద్	రామ ఎ/సి - వనపర్తి	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	తిరుమల - గద్వాల్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస - నర్సాపూర్	శ్రీదేవి 70 - కొత్తకోట	మీరజ్ - రాయచూర్


SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
11.00,2.00,6.00,9.00	11.15,6.15	11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	తాకూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
11.00,2.00,6.00,9.00	2.15,9.15	11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	10.30,1.45,7.55,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
9.45,12.45,4.35,7.30,10.45	సుధా - శాలిబండ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	10.30,2.30,4.50,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	11.00,4.30,7.45,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	11.10,4.40,7.50,11.05	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	11.00,1.00,4.00,10.45
గలేరియా - పంజాగుట్ట	10.05,1.10,4.15,7.25,10.30	ప్రైమాల్ - సనత్‌నగర్
బిగ్‌కాస్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	10.00,4.00,10.30
పివిఆర్ - ఎర్రమంజిల్	10.45,1.40,4.35,7.30,10.45	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	11.00,4.50,10.50
	10.35,4.20,7.20,10.45	

ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

వీణవంక, అక్టోబరు 2 : మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన బొల్లం దేవేందర్‌రెడ్డి (30) ఎక్సైజ్ కానిస్టేబుల్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దేవేందర్‌రెడ్డి నాలుగు సంవత్సరాలుగా హుజూరాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం వచ్చినా పెళ్లి కావడం లేదని మానసికంగా కుంగిపోయి జీవితంపై విరక్తిచెంది మంగళవారం గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. దేవేందర్‌రెడ్డి తండ్రి సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.30am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.50pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

సెమీ ఫైనల్‌కు చేరిన ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు



సెమీ ఫైనల్‌కు చేరిన ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు

కరీంనగర్, అక్టోబరు 2 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు సెమీఫైనల్‌కు చేరింది. బుధవారం జిల్లా జట్టు రెండవ రౌండ్‌లో నిజామాబాద్‌తో తలపడి అద్భుత విజయం సాధించి సెమీ ఫైనల్‌కు ప్రవేశించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఉమ్మడి జిల్లా జట్టు 50 ఓవర్లలో 193 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు 30 ఓవర్లలో 74 పరుగులకే ఆల్ ఔట్ అయి ఓటమి పాలైంది. ఉమ్మడి జిల్లా జట్టు నుంచి హర్షిత్ 5 వికెట్లు, సయ్యద్ అక్వారమ్ 3 వికెట్లు, విగ్నేష్ 55 పరుగులు, ఆఫ్రిది 36 పరుగులు చేశారు. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా హర్షద్ ఎంపికయ్యాడని జిల్లా జట్టు మేనేజర్, జిల్లా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షుడు పి మనోహర్‌రావు తెలిపారు. ఈ జట్టును జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగమ్‌రావు, ఎన్ మురళీధర్‌రావు, సిహెచ్ అజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, శ్రవణ్‌కుమార్ అభినందించారు.

కోరుట్ల మున్సిపల్‌కు..
స్వచ్ఛ భారత్ దివస్ పురస్కారం

● ఢిల్లీలో అందుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్



ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య

కోరుట్ల, అక్టోబరు 2: స్వచ్ఛ భారత్ దివస్ పురస్కారానికి కోరుట్ల మున్సిపల్ ఎంపికైంది. కాగా బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్, కమిషనర్ తిరుపతి, డీఎంఏ గౌతమ్ సారథ్యంలో పురస్కారాన్ని అందుకున్నారు. స్వచ్ఛభారత్ దివస్ పురస్కరించుకొని స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమై పది సంవత్సరాలు గడిచిన సందర్భంగా పుస్కారాలను అంద జేశారు. రాష్ట్రంలో నాలుగు మున్సిపాలిటీలు ఎంపిక కాగా దానిలో కోరుట్ల మున్సిపల్ ఉంది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ అందుకున్నారు. సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ స్వచ్ఛతా హీ సేవా పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. దీనికి కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సీమంతాల కానుకలు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని, అక్టోబర్ 2 : ఆరేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక శివకిరణ్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పోషణ్ మహ్-24 ముగింపు కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయస్సు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన పిల్లలు తయారవుతారన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలన్న లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్‌మహ్-24 కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో గర్భిణులు, మహిళలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీలు ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఐసీడీఎస్‌లో జిల్లాల్లో టీచర్, హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉంటే వాటిని వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పౌష్టికాహారలో నాణ్యతలో ఎక్కడ లోపం లేకుండా అందరికి పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీలకు ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు.

లోపం ఉన్న పిల్లలను గుర్తించి నివారణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలు పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయన్నారు. కరదీపిక, ప్రదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన చేయాలన్నారు. పోషక లోపాలు, శుభ్రతపై పిల్లలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాలామృతం తప్పనిసరిగా అందించాలన్నారు. విలోచవరం సెంటర్ శిలాఫలకాన్ని, స్వచ్ఛతా హీసేవ పోస్టర్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరా భ్యాసం, సీమంతాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమానాయక్, డీడబ్ల్యూవో రౌఫ్ ఖాన్‌లు పాల్గొన్నారు.

మహిళతో పరిచయం పెంచుకుని బంగారం చోరీ

● ఇద్దరు నిందితుల అరెస్టు
● 187 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ



నిందితులను అరెస్టు చూపుతున్న టౌన్ ఏసీపీ నరేందర్

కరీంనగర్ క్రైం, అక్టోబరు : ఓ మహిళా కిలాడి కరీంనగర్ ప్రగతినగర్‌కు చెందిన మహిళతో చనువుగా ఉంటూ కొంతకాలంగా పరిచయం పెంచుకుని నమ్మించింది. బాధితురాలి ఇంటికి తరచుగా వస్తూ ఆమె కదలికలను గమనించింది. బంగారు ఆభరణాలు భద్రపరిచిన చోటును పసిగట్టి బాధిత మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో బంగారు ఆభరణాలను దోచుకెళ్లింది. కరీంనగర్ ప్రగతినగర్‌లో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను బుధవారం కరీంనగర్ రెండో ఠాణా, సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 187 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ టౌన్ ఏసీపీ జి నరేందర్, సీసీఎస్ ఏసీపీ కాశయ్యలు విలేకరులకు వివరాలు వెల్లడించారు. ప్రగతినగర్‌లో అద్దెకు నివాసం ఉంటున్న పిట్టల లహరి సెప్టెంబరు 24న ఉదయం 11:30 గంటలకు ఇంటికి తాళం వేసి ఇంటి యజమానురాలితో కలిసి షాపింగ్‌కు వెళ్లింది. తిరిగి 2:30 గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటిలోని వెనుక వైపు తలుపు తెరచి ఉంది. అనుమానంతో కప్ బోర్డులో చూడగా తన బంగారు ఆభరణాలు కనిపించలేదు. దొంగతనం జరిగినట్లుగా తెలుసుకున్న బాధితురాలు లహరి వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి తెలిపింది. కరీంనగర్ టౌన్ ఏసీపీ, రెండో ఠాణఫా సీఐ విజయ్‌కుమార్‌లు హుటాహుటిన దొంగతనం జరిగిన చోటుకు వెళ్లి విచారణ జరిపారు. అయితే నిందితురాలు త్రిపురాని లహరి అలియాస్ శిరీష ప్రగతినగర్‌లోనే నివాసం ఉంటూ బాధితురాలు పిట్టల లహరికి పరిచయం అయింది. ఈ పరిచయంతో తరచుగా ఇంటికి వస్తూ వెళ్లేది. ఇదే క్రమంలో దొంగతనం జరిగిన ముందు రోజు కూడా నిందితురాలు బాధితురాలి ఇంటికివచ్చి చాలాసేపు గడిపింది. మాటల్లో షాపింగ్‌కు వెళ్తున్నట్లు తెలుసుకుని ఎవరికీ తెలియకుండా ఇంటి వెనుక వైపున డోర్‌కు గొళ్లెం తీసి పెట్టింది. పథకం ప్రకారం మరుసటిరోజు పిట్టల లహరి షాపింగ్‌కు వెళ్లినట్లు నిర్ధారించుకున్న తరువాత నిందితురాలు, తన బంధువు మంచిర్యాలకు చెందిన చిలుకాని రాజశేఖర్‌ను వెంట తీసుకుని వెళ్లి అతన్ని ఇంటి బయట కాపలా ఉంచి లోపలికి వెళ్ళి బంగారు ఆభరణాలు దొంగిలించింది. పోలీసులు విచారణలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం ఇద్దరు నిందితులు ముకరంపురలో బంగారు ఆభరణాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ఈ విలేకరుల సమావేశంలో రెండో ఠాణా ఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌పాల్‌సింగ్, కానిస్టేబుల్ అనిల్, మహిళా కానిస్టేబుల్ అనిత పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా పండుగలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

భగత్‌నగర్, అక్టోబరు 2: బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 810 బస్సులు, కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు 850బస్సులు నడిపి స్తున్నామన్నారు. ఈనెల 10న బతుకమ్మ, 12న దసరా పండుగలను పుర్కరించుకుని జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 1వ తేదీ నుంచి 11వతేదీ వరకు, కరీం నగర్ నుంచి జేబీఎస్‌కు 12వ తేదీ నుంచి 21వరకు ప్రత్యే క బస్సులు నడిపిస్తున్నామన్నారు.

● జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 1వ తేదీన 130 బస్సులు, 2న 50, 3వ తేదీన 20, 4న 20, 5వ తేదీన 130, 6వ తేదీన 70, 11వ తేదీన 40బస్సులు కలుపు కుని 810 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నుంచి జేబీఎస్‌కు 12వ తేదీన 30 బస్సు లు, 13న 180 బస్సులు, 14న 180 బస్సులు, 15న 110 బస్సులు, 16న 50, 17న 40, 18న 30, 19న 30, 20న 100 బస్సులు 21న 100 బస్సులు మొత్తం 850 బస్సులు నడిపిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుంద న్నారు. ప్రయాణికులు ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సందర్శించి టికెట్లు రిజర్వు చేసుకోవాలన్నారు.

వివాహిత ఆత్మహత్య సంఘటనలో ఐదుగురిపై కేసు

జగిత్యాల క్రైం, అక్టోబరు 2 : జిల్లా కేంద్రంలోని ఎలుకబావి వాడకు చెందిన రాపెల్లి సౌమ్య(26) అనే వివాహిత ఆత్మహత్య కేసులో ఐదుగురిపై బుధ వారం కేసు నమోదు అయింది. సౌమ్య మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా, అదనపు వరకట్నం వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతురాలి తల్లిదండ్రులు పోలీ సులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతికి కారణమైన భర్త రాజేష్ పాటు అతని తల్లిదండ్రులు వరలక్ష్మి- సుదర్శన్, సోదరి-బావ రోజ-శేఖర్‌లపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వివాహిత ఆత్మహత్యకు ముందు తనకు జరిగిన అన్యాయాన్ని డైరీలో రాసి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిసింది. డైరీని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

చింతకుంటలో యువకుడి అదృశ్యం

కథలాపూర్, అక్టోబరు 2 : మండలంలోని చింతకుంటకు చెందిన దండి మల్లేశ్ (30) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. మల్లేశ్ మంగళవారం సాయంత్రం ఓ శుభకార్యానికి వెళ్లి ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. రాత్రి ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో కలవరపడ్డారు. బుధవారం ఉదయం కథలాపూర్-దుంపెట గ్రామాల మధ్య ఉన్న వరద కాలువ వంతెన వద్ద బైక్ కని పించడంతో పలువురు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై నవీన్ పరిశీలించగా నంబర్ ప్లేట్ ఒక చోట పడి ఉండగా బైక్ వరద కాలువ ఒడ్డుకు పడి కనిపించింది. అయితే మల్లేశం ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. హత్య కోణంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, కోరుట్ల సీఐ, ఎస్సైలు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. మల్లేశ్‌ను హత్య చేసి వరదకాలువలో పడేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లా బాక్సింగ్ పోటీలకు స్పందన



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 2 : కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా బాక్సింగ్ ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన సబ్ జూనియర్, జూనియర్ బాల బాలికల పోటీలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రదేశాల నుంచి 125మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. అనంతరం పోటీలను నిర్వహించి ఈనెల 5,6 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి పోటీలకు ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల జిల్లాల బాక్సింగ్ సంఘాల ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ సంపత్‌కుమార్, జి శ్రీనివాస్, డీవైఎస్‌వో శ్రీనివాస్, టీజీవో నాయకులు మడిపెల్లి కాళీచరణ్, టీఎన్‌జీవో నాయకులు హర్మిందర్‌సింగ్, బాక్సింగ్ సంఘం ప్రతినిధులు జి సత్యనారాయణ, జి మురళి, గోల్కొండ శ్రీరామ్, ప్రదీప్, కోచ్ వికాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


● రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

జూనియర్ విభాగంలో ఎస్ అబ్దుల్ రహీం, శ్రీలక్ష్మీనర్సింహ, షేక్ ఇబ్రహీం, ఎండి అమన్ పాష, తనీష్‌రాజ్, కె రామ్‌చరణ్, పి సాకేత్, పి సుకుమార్, జాయిద్‌ఎర్త్, మనిహాస్‌గోరే, ఆకుల మణిచరణ్ ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో సాదిక్, జె శివశంకర్, రాఘవ్, ఆద్విత్, శివ, పి అనుమల్‌రెడ్డి, రూపక్, పి శివకుమార్, కె రేవంత్, సి వరుణ్, ఎం వర్షిత్, జి సాయిమణి, బి అభిక్షిత్, కె తేజస్విని, ఎస్ స్వరాశి, టి మనశ్రీ, హంసిక, స్మితరెడ్డి, ఎం నిధి, ఎం నక్షత్ర ఎంపికయ్యారు.

ఎస్సారెస్పీకి 17,860 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు 17,860 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, సాగునీటి కాలువలు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 17,860 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. వరద కాలువకు 12,000 క్యూసె క్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా దిగువకు 4,000 క్యూసె క్కులు, లక్ష్మీ కాలువకు 150 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 500 క్యూసెక్కులు, గుత్పా ఎత్తిపోతల పథకానికి 270 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల అవుతుండగా 709 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతోంది.

కాలం చెల్లిన బస్సులతో ఇబ్బందులు



హుజూరాబాద్ బస్టాండ్‌లో బస్సును తోస్తున్న ప్రయాణికులు

హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన బస్సులు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం హుజూరాబాద్ బస్టాండ్‌లో జమ్మికుంటకు వెళ్లే మినీ బస్సు స్టార్ట్ కాలేదు. దీంతో ప్రయాణికులు బస్సును తోశారు. కొద్ది దూరం తోసిన తర్వాత బస్సు స్టార్ట్ అయ్యింది. కొన్ని రోజులుగా హుజూరాబాద్ డిపోలో బస్సులు తరుచూ రిపేరు వస్తుండడంతో మధ్యలోనే ప్రయాణికులను దించేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- హుజూరాబాద్

క్రైం కార్నర్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబరు 2: మండలంలోని ఆరేపల్లి శివారులో ఎస్సారెస్పీ కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ విషయంపై చుట్టుపక్కల రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శవం ఎక్కడ నుంచి కొట్టకువచ్చిందనే విషయంపై స్థానిక పోలీసులు ఆరాతీస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి ఆత్మహత్య

ఓదెల, అక్టోబరు 2 : మండల కేంద్రానికి చెందిన ముద్దసాని సమ్మయ్య(45) పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. పొత్కపల్లి పోలీసులకు మృతుని భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. వివాహం అయినప్పటి నుంచి సంతానం కలగడం లేదని సమ్మయ్య తాగుడుకు బానిసయ్యాడు. నాలుగు రోజుల క్రితం ఇంటిలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. కాగా, సమ్మయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు బీష్మచారి, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, గొర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 2: ఇల్లంతకుంట ప్రభుత్వ కళాశాల బైక్‌లపై ర్యాష్ డ్రైవ్ చేస్తూ విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఇద్దరు ఆకతాయిలను షీటీమ్ పట్టుకున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పక్కా సమాచారం మేరకు షీటీమ్ సభ్యులు మఫ్టీలో కళాశాల వద్ద నిఘా పెట్టినట్లు, ఇద్దరు పోకిరీలను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మహిళలను, విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసుశాఖ పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్ సిబ్బంది మఫ్టీలో నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థినులను వేధించిన 37 మంది పోకిరీలపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మరో 42 పెట్టీ కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామని పేర్కొన్నారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా షీటీమ్ నంబరు 8712656425కు లేదా 100కు డయల్ చేయాలని సూచించారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 2 : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అవినాష్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యో గి బుధవారం హైదరాబాద్‌లో పురుగుల మందు తా గి ఆత్మహత్యకు యత్నించాడు. గ్రామంలోని రమ్య- రవి దంపతుల చిన్న కొడుకు అవినాష్ హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఆత్మహత్యయత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

ఇసుక లారీ, ట్రాక్టర్ సీజ్

తంగళ్లపల్లి, అక్టోబరు 2 : తంగళ్లపల్లి మండలం పద్మనగర్ శివారులో అనుమతి లేని ఇసుక లారీ, ట్రాక్టర్‌ను బుధవారం సీజ్ చేసినట్లు, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. పద్మనగర్ శివారులో లారీలో నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో నింపుతుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్, లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న శివరాత్రి రాజు, కొంపల్లి బాలకిషన్, కంచర్ల బాలరాజును రిమాండ్‌కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.


లక్కీడ్రా నిర్వాహకులపై కేసు

వేములవాడ, అక్టోబర్ 2 : దసరా పండగ సందర్భంగా వంద కొట్టు.. మేకను పట్టు.. అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న లక్కీ డ్రా నిర్వాహకులపై కేసు నమోదు చేశామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. పండగ సందర్భంగా ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నగదు దండుకొని డ్రాలు నిర్వహిస్తామని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. చీటీలు, ప్రైజ్ మనీ పేరుతో మోసపోవద్దని ప్రజలకు సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా వందకొట్టు మేకను పట్టు అంటూ లక్కీ డ్రా పేరిట ప్రచారం చేసుకుంటున్న నిర్వాహకులు శ్రీకాంత్, ప్రశాంత్, మహేందర్, వెంకటేశ్, స్వామిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

కొడిమ్యాల, అక్టోబరు 2 : మండల కేంద్రానికి చెందిన పురుషోత్తం శ్రీనివాస్ అనే గీతాకార్మికుడు బుధవారం సాయంత్రం ఈత చెట్టుపై నుంచి పడి చేతికి, కాలుకు, నడుముకు గాయాల పాలైనట్లు తోటి గీతా కార్మికులు తెలిపారు. గ్రామ శివారులోని ఈత చెట్ల వద్దకు కల్లు గీయటానికి వెళ్లి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కిందపడినట్లు తెలిపారు. గాయపడిన శ్రీనివాస్‌ను జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన సోదరుడు పురుషోత్తం పర్శరాములు తెలిపాడు.

గ్రామ పంచాయతీ కార్మికుడికి విద్యుదాఘాతంతో గాయాలు



గాయపడిన జీపీ కార్మికుడు గుండేటి రాజు

వీణవంక, అక్టోబరు 2: మండలంలోని మామిడాలపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు గుండేటి రాజు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామంలో విద్యుత్ బల్బులు అమరుస్తుండగా విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన రాజు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్థులు రాజును చికిత్స నిమిత్తం కరీంనగర్ అసుపత్రికి తరలించారు.

ఉన్నతంగా ఎదగాలంటే కష్టపడాలి

వీర్నపల్లి, అక్టోబరు 2 : ఉన్నతంగా ఎదగాలంటే కష్టపడి చదవాలని ఉత్తరప్రదేశ్ రిటైర్డ్ అటవీ శాఖ డివిజనల్ లాగింగ్ మేనేజర్ తాళ్ల లక్ష్మీరాజం అన్నారు. వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తండాలో సీఐడీ ఎస్పీ భూక్య రాంరెడ్డి తండ్రి స్వర్గీయ ధూమ నాయక్ బోగ్ కార్యక్రమంలో బుధవారం మాట్లాడారు. కష్టపడి చదివితే సాధించలేనిది లేదన్నారు. అనంతరం మొక్క నాటారు. కార్యక్రమంలో దేవేందర్, రవి నాయక్ పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

సిరిసిల్లరూరల్, అక్టోబరు 2 : సిరిసిల్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న లాల్ బహదూర్‌శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గాంధీ విగ్రహం ఎదుట పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, కొండ నరేష్, మోరా శ్రీహరి, చొప్పదండి అంజన్న, ఉరగోండ రాజు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళి

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 2: సీనియర్ సిటీజన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీచౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, ఉపాధ్యక్షుడు ఏనుగుల ఎల్లయ్య, నాయకులు మెరుగు లక్ష్మన్, కైలసం, శేఖర్, మైసయ్య వంశీకృష్ణ, కనకయ్య, విద్యాసాగర్, శంకర్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో బీఆర్‌ఎస్వీ నిరసన

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 2: మూసీ బాధితులకు భరోసా ఇచ్చేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ మూకల దాడిని ఖండిస్తూ బుధవారం సిరిసిల్ల పట్టణం గాంధీచౌక్ వద్ద బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్ మాట్లాడారు. కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గూండాల దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు షేక్ సికిందర్, నాయకులు అశ్వక్, వల్లబోజు వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటాం

తంగళ్లపల్లి, అక్టోబరు 2: ప్రజల సమస్యలపై పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, బీఆర్ఎస్ నాయకుడు గుండు ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇష్టారీతిగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇకపై వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు సిలివేరి చిరంజీవి, కొయ్యడ రమేష్, అబ్బాడి అనిల్ రెడ్డి, బండి జగన్, బొడ్డు శ్రీధర్, అవధూత మహేందర్, అనిల్ గౌడ్, కొమురయ్య పాల్గొన్నారు

శాంతియుతంగా నిర్వహించాలి

చందుర్తి, అక్టోబరు 2: దుర్గమాత నవరాత్రుల వేడులను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని వివిధ గ్రామాల దుర్గమాత ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పోలీస్ స్టేషన్‌లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. నిమజ్జనం అయ్యేంతవరకు బాధ్యతగా వ్యవహరించాల న్నారు.

నిబంధనలు పాటించాలి

ఇల్లంతకుంట, అక్టోబరు 2: దుర్గాదేవి మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం దుర్గాదేవి మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. నిమజ్జన వేడుకలకు డీజే అనుమతులు లేవని, విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ వైర్లను గమనించాలని అన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 2: గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉత్సవ కమిటీ సభ్యులకు బుధవారం అవగాహన కల్పించారు. మండలంలోని గ్రామాల్లో దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించాలన్నారు. మండపాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు రాత్రి వేళ సభ్యులు ఉండాలని అన్నారు. డీజే సౌండ్ సిస్టంతో ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు, సభ్యులు పాల్గొన్నారు.

రైతు మృతదేహం లభ్యం

బోయినపల్లి, అక్టోబరు2: బోయినపల్లి మండలం దేశాయిపల్లి వద్ద వరద కాలువలో గల్లంతైన రైతు మృతదేహం బుధవారం లభ్యమైంది. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన నాగుల కిషన్ గౌడ్ (26) సొంత భూమితోపాటు దేశాయిపల్లిలోని మరికొంత భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. దేశాయిపల్లిలో కౌలుకు తీసుకున్న భూమికి సంబంధించిన విద్యుత్ మోటారు వరద కాలువలోని పైపు పగిలి పోయింది. మరమ్మతు చేసేందుకు మంగళవారం వరద కాలువలోకి దిగాడు. ప్రమాదవశాత్తు కిషన్‌కు విద్యుదా ఘాతం సంభవించి కాలువ నీటిలో పడి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినా ఆచూకీ లభించలేదు. బుధవారం దేశాయిపల్లి శివారులోని వరద కాలువలో మృతి చెంది కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం..

అడ్డుకున్న వాహనదారులు

బోయినపల్లి, అక్టోబరు 2: బోయినపల్లి మండలం కొదురుపాక బ్రిడ్జి పైనుంచి మిడ్ మానేరు జలాశయం బ్యాక్ వాటర్‌లో దూకేందుకు ఓయువకుడు యత్నించగా వాహనదారులు అడ్డుకున్నారు. వారి వివరాల ప్రకారం. సిద్దిపేటకు చెందిన సంజీవ్ కుమార్ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవడానికి బ్రిడ్జి వద్దకు వచ్చాడు. ఫోర్‌లైన్‌పై ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ఎక్కి నీటిలో దూకేందుకు ప్రయత్నించాడు. బ్రిడ్జి పైనుంచి వేములవాడ వెళ్తున్న వాహనదారులు గమనించి అడ్డుకున్నారు. ఆత్మహత్య చేసుకోవద్దని నచ్చజెప్పి బయటకు తీసుకొచ్చారు. సంజీవ్‌కు కొంత డబ్బులు ఇచ్చి సిద్దిపేటకు వెళ్లాలని సూచించారు.

బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీ చెల్లించాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 2: సిరిసిల్ల పట్టణంలోని మరమగ్గాల కార్మికులు 2023లో తయారుచేసిన బతుకమ్మ చీరల 10 శాతం యారన్ సబ్సిడీ చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. గురువారం చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం బీవైనగర్ లోని సీపీఎం శాఖ మహాసభ వడ్డెపల్లి గోవర్ధన్ అధ్యక్షత నిర్వహించారు. సిరిసిల్లలో మరమగ్గాల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య లపై చర్చించనున్నట్లు తెలిపారు.

మహాత్మా గాంధీ జీవితం ఆదర్శనీయం

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా వ్యాప్తంగా మహాత్ముని జయంతి





నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల కలెక్టరేట్/ సిరిసిల్ల క్రైం, అక్టోబరు 2: మహాత్మా గాంధీ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయా కార్యాలయాల్లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. గాంధీజీ శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలన్నారు. నేటి యువత దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలు అందించాలని కోరారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళి కృష్ణ, సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. అర్బన్‌లోని రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, చిన్నబోనాల, పెద్దబోనాల, పెద్దూర్, సర్దాపూర్ గ్రామాల్లోని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌నగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కౌన్సిలర్లు పోచవేని సత్యఎల్లయ్యయాదవ్, పాతూరి రాజిరెడ్డి, బొల్గం నాగరాజుగౌడ్, బుర్ర లక్ష్మీశంకరయ్య, చెన్నమనేని కీర్తి కమలాకర్‌రావు, లింగంపల్లి సత్యనారాయణ, భూక్య రెడ్డినాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటరమణరావు, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్‌లు షేక్ అలీ, బూర నరేష్, గుగ్గిళ్ల అజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో

సిరిసిల్ల పట్టణంలోని గాంధీచౌక్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి బీజేపీ, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కరీంనగర్ పార్లమెంటరీ కో- కన్వీనర్ ఆడెపు రవీందర్, కొండ నరేష్, మోరా శ్రీహరి, చొప్పదండి అంజన్న, ఉరగోండ రాజు, గాజుల వేణు, పంపర అర్జున్, సుంకోజు రమేష్‌చారీ, చొప్పదండి శ్రీనివాస్, కోడం రవి, తాటిపాముల విష్ణు, వేముల పోశెట్టి, కోడం శ్రీనివాస్, సుంచు ప్రకాష్ పాల్గొన్నారు.

సర్దాపూర్ పోలీస్ బెటాలియన్‌లో..

సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమాండెంట్‌లు సాంబశివరావు, ఉదయభాస్కర్, రామదాసు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రమీల పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గాంధీ మహాత్ముడి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రమానికి పూల మాలలు వేసి, జయంతిని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పలు గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ , పోలీసు ఠాణాలో ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి , చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ అడుగుజాడల్లో నడువాలని పలువురు వక్తలు కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, బీఆర్ఎస్ మండల , పట్టణ అధ్యక్షులు సురేందర్‌రావు, నర్సింహరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూర భిక్షపతి, కూర సంతోష్, బీజేపీ మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వైశ్యసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పుల రామచంద్రం, కార్యదర్శి దొంతుల శంకర్, గౌరవ అధ్యక్షుడు ఉప్పల వేణు, సంఘ నాయకులు నార్ల రాంకిషన్, లక్ష్మన్, దినేష్, బోనగిరి మురళి, రాము, ఆంజనేయులు, వెంకన్న, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, నారాయణపూర్, బండలింగంపల్లి, సింగారం, కోరుట్లపేట, అక్కపల్లి, అల్మాస్‌పూర్, పదిర, వెంకటాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో బుధవారం మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. మండలపరిషత్, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట, రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లో వాసవి క్లబ్ నేతృత్వంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. బాపూజీ కన్న కలలను సాకారం చేయాలని అన్నారు. మండల కేంద్రంలోని చేయూత మిత్ర ఫౌండేషన్ సభ్యులు స్థానిక వృద్ధుల డే కేర్ సెంటర్‌లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ సబేరాబేగం, వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, సుభాష్, సీత్యానాయక్, రాజయ్య, మురళీ, భాస్కర్, నాగేంద్రం, బాబు, గిరిధర్‌రెడ్డి, లింగాగౌడ్, బాలరాజుయాదవ్, బాల్‌రెడ్డి, కిషన్, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రమణయ్య, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్‌లో ఎంపీడీవో లక్ష్మీరాజం ఆధ్వర్యంలో సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే ఎంపీవో మిర్జా ఆధ్వర్యంలో తంగళ్లపల్లి గ్రామపంచాయతీలో వేడుకలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించి గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురాం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎల్లాగౌడ్‌తో పాటు అయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చందుర్తి: చందుర్తి మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహత్మ గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్తయ్య, దారం రామచంద్రం, లింగంపెల్లి అజయ్, జగన్, లక్ష్మన్, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతోపాటు పాలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా అధ్యక్షుడు కచ్చకాయల ఎల్లయ్య తో పాటు పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

చందుర్తి, (రుద్రంగి): రుద్రంగి మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్ఐ అశోక్, గాంధీ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మానాల గ్రామంలోమహత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, గట్ల మీనయ్య, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సారెడ్డి, చేలుకల తిరుపతి, పల్లి గంగాధర్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి : మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బొయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి డైరెక్టర్లు కళ్ళేపల్లి సతీష్ మెరుపుల మహేష్, గంగిపల్లి లచ్చయ్య, వివిధ కార్యాలయాల్లో అధికారులు, ప్రత్యేక అధికారులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



సర్దాపూర్ పోలీస్ బెటాలియన్‌లో...



నివాళులు అర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, నాయకులు



పోలీస్ స్టేషన్‌లో నివాళ్లు అర్పిస్తున్న పోలీసులు



తంగళ్లపల్లిలో...







సిరిసిల్లలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు



ముస్తాబాద్‌లో గాంధీ జయంతి

ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ..



మంగళపల్లెలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఇల్లంతకుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ముస్తాబాద్‌లో చిన్న బతుకమ్మ వేడుకలు

సిరిసిల్ల రూరల్, అక్టోబరు 2: బతుకమ్మ పండుగ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో విద్యార్థుల బతుకమ్మ ఆటలు బుధవారం అలరించాయి. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాల ఎదుట తయారు చేసిన బతుకమ్మలతో పాటలు పాడుతూ ఆటలు ఆడి మానేరు వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంగాని రాజు, ప్రిన్సిపాల్ శ్యాం పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో పెట్టి బతుకమ్మ ఆటా పాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం గ్రామాల సమీప ఉన్న చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు, నామాపూర్, పోతుగల్, గూడెం, ఆవునూర్, కొండాపూర్, మద్దికుంట, మోయినికుంట తదితర గ్రామాల్లో చిన్న బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ వేడుకలను మహిళలు పెద్దఎత్తున నిర్వహి ంచారు. బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలంకరించారు. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. యువతులు చిన్నారులు దండియా, కోలాటాలు ఆడారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాలలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమ య్యాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా తొలి రోజు వివిధ రకాలైన పూలతో బతుకమ్మలను గ్రామాల కూడళ్లలో ఉంచి లయ బద్ధంగా పాటలు పాడుతూ మహిళలు బతుకమ్మ ఆడారు.

తంగళ్లపల్లి : తంగళ్ళపల్లి మండలంలో ఎంగిలి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామ కూడలిలో పెట్టి కొలిచారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కోలాటాలు ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు కొనసాగాయి. ప్రతి సంవత్సరం గ్రామ కూడళ్లలో బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక ఏరాట్లను చేస్తుండేవారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుండగా నిధులు లేకపోవడంతో ఏర్పాట్లు చేయలేకపోయారు.

వీర్నపల్లి : వీర్నపల్లి మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు తొలిరోజు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద మహిళలు సంతోషంగా ఆడి పాడారు. ఊరూరు ఉయ్యాల పాటలతో మార్మోగాయి. తొలి రోజు బతుకమ్మ సంబరాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తీరొక్క బతుకమ్మను పేర్చి ప్రధాన కూడలిలో బతుకమ్మను పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. 7 రోజులపాటు బతుకమ్మ సంబరాలు జరగనున్నాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే ఈ బతుకమ్మ సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి.

చందుర్తి : బతుకునిచ్చే పండుగ బతుకమ్మ పండుగ సంబురాలు మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మను తొలిరోజు ఎంగిలిపూలతో కొలిచారు. తంగేడు, గునుగు, చామంతి, పట్టు గుచ్చులు ఇలా తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అలంకరించారు. సాయం త్రం వేళ్లల్లో గ్రామాల్లో వీధుల్లోకి బతుకమ్మను తీసుకువచ్చి ఒక్కేసి పువ్వేసి చందమామ. ఉయ్యాల పాటలు పడుతూ.. చప్పట్లు కొడుతూ ఆటలాడారు. అనంతరం బతుకమ్మను బతుకమ్మ తెప్పలో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చారు.



గంభీరావుపేటలో .